

RNI.NO. APTEL/26/A2902

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక
"అతికొద్ది కాలంలోనే అత్యధిక ప్రజాదరణ పొందిన"
"గ్లోబల్ వార్త" జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
అన్నమయ్య జిల్లాలోని నియోజకవర్గాల్లో
రాయచోటి,
రాజంపేట, రైల్వేకోడూరు,
మదనపల్లి, పీలేరు,
తంబళ్ళపల్లి, పుంగనూరు
విలేకరులు కావలెను
వివరాలకు కింద ఉన్న ఫోన్ నెంబర్‌ను సంప్రదించండి.
ఫోన్ నెంబర్స్ - 7093627232, 9392480345, 08562-461571
MAIL ID : globalvarthaindia@gmail.com

సంపుటి 1 | సంచిక 58 | 29-10-2026 | గురువారం | పేజీలు -4 | వెల-రూ. 5

ఆర్నబ్ తుఫాన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష

సీసీ కెమెరాలతో పరిస్థితుల పరిశీలన







గ్లోబల్ వార్త - అమరావతి : రాష్ట్రంలో ఆర్నబ్ తుఫాన్ ప్రభా వంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ.. అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. తుఫాన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కీలక ఆదేశాలు ఇస్తున్నారు. తాజాగా సెక్రటేరియెట్‌లోని ఆర్టీజీఎస్ నుంచి సీసీ కెమెరాల ద్వారా తుఫాన్ ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిని పరిశీలించారు. ఆర్నబ్ తుఫాన్ గమనాన్ని.. ప్రస్తుతం క్షేత్రస్థాయిలోని పరిస్థితిని సీఎంకు ఆర్టీజీఎస్ అధికారులు వివరించారు. వివిధ ప్రాంతాల్లో చెట్లు కూలిపోవడంతో ఎక్కడైనా ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయా అని సీఎం.. అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జాతీయ రహదారులతో పాటు ఇతర చోట్ల ఏమైనా చెట్లు విరిగిపడితే వెంటనే తొలగించి రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. తుఫాన్ హెచ్చరికలు వచ్చినప్పట్నుంచి ఆర్టీజీఎస్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ వివరించారు. మనమిత్ర యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు చేరవేయడంతో పాటు సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నట్లు సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు.

యంత్రాంగం పూర్తిగా అలర్ట్...

ఆర్నబ్ తుఫాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. రాత్రి నుంచి ఉదయం వరకు అధికారులు, యంత్రాంగంతో మాట్లాడుతూ సమీక్ష నిర్వహించారు. ప్రజల ఇబ్బందులను తొలగించేలా క్షేత్ర స్థాయిలో యంత్రాంగాన్ని ప్రభుత్వం సమాయత్తం చేసింది. స్వయంగా సీఎం చంద్రబాబు.. మండల, గ్రామ స్థాయి సిబ్బందితో మాట్లాడుతుండడంతో యంత్రాంగం పూర్తిగా అలర్ట్ అయ్యింది. సిబ్బంది.. రాత్రి నుంచి రోడ్లపై ఉండి తుఫాన్ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. కూలిన చెట్లు తొలగింపు ప్రక్రియను విద్యుత్ శాఖ సిబ్బంది రియల్ టైంలో చేపట్టారు. తుఫాన్ నష్టం ఎక్కువ ఉండే ప్రాంతంలో ముందుగానే విద్యుత్ స్తంభాలు, సామగ్రిని అధికారులు సిద్ధం చేసుకున్నారు. భారీ వర్షంలో కూడా రోడ్లపై నిలబడి సహాయ చర్యల్లో అధికార యంత్రాంగం పాల్గొంటోంది. వాట్సాప్, సోషల్ మీడియా, మీడియా, కంట్రోల్ రూంలకు వస్తున్న సమాచారంపై, ఫిర్యాదులపై ఆయా శాఖల సిబ్బంది వెంటనే స్పందిస్తోంది. ప్రభుత్వ సత్వర స్పందనతో విద్యుత్ పునరుద్ధరణ, చెట్ల తొలగింపు వంటి అంశాల్లో ప్రజలకు కొంత మేర ఉపశమనం లభించింది. మంత్రులు.. ఆయా ప్రాంతాల్లో పర్యటించి తుఫాన్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

ఆర్నబ్ తుఫాన్ నష్టంపై అమిత్ షాకు ఫోన్‌లో వివరించిన చంద్రబాబు

గ్లోబల్ వార్త - అమరావతి రాష్ట్రంపై ఆర్నబ్ తుఫాన్ భీభత్సంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో మాట్లాడి వివరించారు. ప్రభావిత జిల్లాలైన విశాఖ, కోనసీమ, కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లోని పరిస్థితి గురించి కేంద్ర హోంమంత్రికి తెలియజేశారు. తుఫాన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమికంగా 70 వేల పైచిలుకు హెక్టార్లలో పంట నీటమునిగినట్టు తెలిపారు. 10,500 హెక్టార్లలో ఉద్యాన పంటలతో పాటు ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని వివరించారు. తతుఫాన్ ప్రభావంతో ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా తీసుకున్న ముందస్తు చర్యల గురించి అమిత్ షాకు సీఎం వివరించారు. ముంపు ప్రాంతాల ప్రజలను షెల్టర్లకు తరలించినట్టు ఫోన్‌లో తెలియజేశారు. ప్రాథమికంగా నష్టం అంచనాలను కేంద్రానికి పంపుతున్నామని.. కేంద్ర బృందాలను కూడా రాష్ట్రానికి పంపాలని కోరారు. కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో వినతి చేశారు.

ఆర్నబ్ తుఫాన్ నష్టంపై కేంద్ర బృందాలను పంపండి.. అమిత్ షాకు చంద్రబాబు లేఖ

గ్లోబల్ వార్త - అమరావతి : ఏపీపై ఆర్నబ్ తుఫాన్ ప్రభావంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. తఫాన్ తీవ్రత కారణంగా రాష్ట్రంలో పంటలు, ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్టు లేఖలో పేర్కొన్నారు. త్వరితగతిన తుఫాన్ నష్టంపై అంచనాకు కేంద్ర బృందాలను పంపాలని కోరారు. తుఫాన్ సహాయక చర్యల్లో 14 జిల్లాల్లో 16 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను నియమించినట్టు స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో 28 వేల మందికి పైగా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల కారణంగా ఇప్పటివరకు ప్రాణనష్టం నమోదు కాలేదని సీఎం తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం 180 ఇళ్లు దెబ్బతిన్నాయని, రహదారులపై 220కి పైగా చెట్లు కూలిపోయాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. తీర ప్రాంతాల్లో చాలా చోట్ల రహదారులు ధ్వంసమయ్యాయని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని లేఖలో పేర్కొన్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్టు చెప్పారు. భారీ వర్షాల కారణంగా ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు 70,900 హెక్టార్లలో వరి పంట నీట మునిగినట్టు తెలిపారు. ఇప్పటి వరకూ 10,450 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లిందని తెలియజేశారు. కోనసీమ, కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, కృష్ణా జిల్లాల్లో తుఫాన్ ప్రభావం అధికంగా ఉందని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా కంట్రోల్ రూమ్‌లు, రాష్ట్ర అత్యవసర ఆపరేషన్స్ కేంద్రం నిరంతరం పనిచేస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. ప్రజలకు సహాయ చర్యలు, విద్యుత్, తాగునీటి పునరుద్ధరణపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. తుఫాన్ నష్టంపై సమగ్ర అంచనా అనంతరం కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని వెల్లడించారు. తుఫాన్ సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఇతర కేంద్ర సంస్థల సహకారం కొనసాగించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. నష్టాన్ని అంచనా వేసేందుకు వీలైనంత త్వరగా కేంద్ర బృందాన్ని పంపాలని కేంద్ర మంత్రి అమిత్‌షాను లేఖలో కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు నిరంతర సహకారం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలియజేశారు.

తుఫాన్ బాధితులకు అండగా నిలవండి

జనసేన శ్రేణులకు పవన్ కల్యాణ్ పిలుపు

అమరావతి, అక్టోబర్ 28: తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలవాలని జనసేన కార్యకర్తలకు.. ఆ పార్టీ అధినేత, ఏపీ ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. తుఫాన్ కార ణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అండగా ఉండాలని, వారికి అవసర మైన సాయం అందించేందుకు జనసేన శ్రేణులు ముందుకు రావాలని కోరారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు భరోసా కల్పించడంతో పాటు, బాధితులకు అవసరమైన సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తుఫాన్ కారణంగా ఏర్పాటు చేసిన సహాయక శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితులకు ఆహారం, అవసరమైన సహాయాన్ని అందించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం చేపడుతున్న సహాయక చర్యల్లో జనసేన కార్యకర్తలు భాగస్వాములు కావాలని కోరారు.



అధికారులు, సహాయక సిబ్బందికి సహకరిస్తూ బాధితులకు వీలైనంత త్వరగా సాయం అందేలా చూడాలని తెలిపారు. తుఫాన్ సమయంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ, అవసరమైన చోట సహాయక చర్యలకు తోడ్పడాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

రాజకీయాలను చొప్పించొద్దు

నామినేషన్ల గడువు పొడిగించాలన్న వైసీపీ పిటిషన్‌ను తోసిపుచ్చిన సర్వోన్నత న్యాయస్థానం



గ్లోబల్ వార్త - న్యూఢిల్లీ: స్థానిక ఎన్నికల ప్రక్రియకు సర్వోన్నత న్యాయస్థానం పచ్చజెండా ఊపింది. నామినేషన్ల గడువు పొడిగించాలన్న వైసీపీ పిటిషన్‌ను తోసిపుచ్చింది. వైసీపీ తరఫున సీనియర్ న్యాయవాదులు మణిందర్ సింగ్, నిరంజన్ రెడ్డి (వైసీపీ ఎంపీ) కోర్టుకు హాజరయ్యారు. రాజకీయాలను ఇందులో చొప్పించొద్దని, ఏదైనా ఉంటే అక్కడే (క్షేత్రస్థాయిలో) తేల్చుకోవాలని ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "ఎన్నికలు వాయిదా వేయాలన్న మీ ట్రాప్‌లో పడబో"మని వ్యాఖ్యానించింది. నామినేషన్ల గడువు ముగిసినందున, ఎన్నికల్లో పోటీ చేయండి అంటూ ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీంతో స్థానిక ఎన్నికల వ్యవహారంలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టయింది. నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారన్న ఆరోపణల కారణంగా రాజ్యాంగబద్ధంగా జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను నిలిపివేయలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. కేవలం ఊహాజనిత ఆరోపణలు, వివాదాస్పదమైన అంశాల ఆధారంగా సుదీర్ఘ విచారణలకు ఆదేశించలేమని తేల్చిచెప్పింది. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో, ఎలాంటి ప్రత్యేక విచారణకూ ఆదేశించలేమని, అయితే బాధితులు ఎన్నికల పిటిషన్ల ద్వారా తగిన పరిష్కారాలు పొందవచ్చని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తగిన సమయంలో ఈ ఫిర్యాదులను పరిశీలించేందుకు వీలుగా నామినేషన్ల కేంద్రాల వద్ద సీసీటీవీ ఫుటేజీలు, రికార్డింగ్‌లను భద్రపరచాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది.

ఎన్నికల కమిషన్ ఇప్పటికే అభ్యంతరాలను పరిశీలించి, కొన్నిచోట్ల గడువు పొడిగించిందని ధర్మాసనం గుర్తుచేసింది. అనుకూల నిర్ణయం వచ్చిన అభ్యర్థులు నామినేషన్లు వేశారని పేర్కొంది. అయితే, పెద్ద సంఖ్యలో వినతులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని, కానీ.. కేవలం ఊహాజనిత ఆరోపణలు, సామూహిక వ్యాఖ్యల ఆధారంగా ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తూ ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ముగిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది.

లోతైన విచారణకు ఆదేశించలేం

వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా

తరువాయి 2లో

ఈ ఎన్నికలు మా పాలనకు రెఫరెండం కాదు

సీఎం చంద్రబాబు



గ్లోబల్ వార్త - అమరావతి : తెలుగుదేశం బలమైన పార్టీ అని, ఆ స్థాయికి జనసేన రావడానికి ఇంకా పాతికేళ్లు పడుతుందని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఒక పార్టీ ఎదుగుదల రాత్రికి రాత్రి జరగదని, ఆ ప్రాక్టికాలిటీ తనకు బలంగా ఉందని తెలిపారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద సీఎం చంద్రబాబు, బీజేపీ అధ్యక్షుడు మాధవ్‌తో కలిసి మంగళవారం ఆయన స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు భేటీ అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రధాని అండగా ఉండడం, టీడీపీకి ఉన్న సంస్థాగత నిర్మాణం, అనుభవం వల్ల గెలిచామన్నారు. జనసేనకు ఉండే బలం ఉన్నా, అది అన్ని స్థాయిల్లో లోతుగా వెళ్లడానికి ఇంకా సమయం ఉందని చెప్పారు. పార్టీ పెట్టినప్పుడే ఇది పాతికేళ్ల ప్రయాణం అని చెప్పానని గుర్తు చేశారు. స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటులో తలనొప్పులు, ఇబ్బందులు వచ్చాయన్నారు. అదే సమయంలో తుపాను ఒత్తిడి కూడా ఉందన్నారు. అయినా చంద్రబాబు నచ్చజెప్పి సర్దుబాటు చేశారని తెలిపారు. స్థానిక ఎన్నికలు కూటమి ప్రభుత్వానికి రిఫరెండం కావని, కాబోవని చెప్పారు. ఔత్సాహికులంతా నామినేషన్లు వేశారని, అయితే తాము ఖరారు చేసిన వారికే బీ ఫారాలు ఇస్తామన్నారు. బి ఫారం తీసుకున్న వాళ్లకే పని చేయాలన్నారు.

ఎక్కడా స్నేహ పూర్వక పోటీ ఉండదు : చంద్రబాబు

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ సహా అన్ని హామీలు అమలు చేశామని, అయినా స్థానిక సంస్థల ఎన్నికలు తమ పాలనకు రిఫరెండం కాదని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఎన్నికల వల్ల తాము ఏ ప్రాంతంలో ఎలా ఉన్నామో తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. అయితే ఎక్కడా స్నేహ పూర్వక పోటీ ఉండదన్నారు. తన రాజకీయ జీవితంలో సీట్ల సర్దుబాటుపై ఇంత కసరత్తు ఎప్పుడూ చేయలేదన్నారు. ఎన్నికలు పెట్టడం వైఎస్సార్‌సీపీకి ఇష్టం లేదని.. వాళ్లే హింస చేసి, మళ్లీ వాళ్లే కోర్టులకు వెళ్లారని తెలిపారు. ఎన్నికలు ప్రకటించాక 62 పిటిషన్లు వేశారన్నారు. నామినేషన్ల సమయంలో పోలీసులు మైకులు పెట్టి నామినేషన్లు వేసే వాళ్లను పోలీసు జీపుల్లో తీసుకెళతామని చెప్పినా ఎవరూ ముందుకు రాలేదన్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు టీడీపీ 9,800, వైఎస్సార్‌సీపీ 8,800, జనసేన 2,400, ఎంపీటీసీ అభ్యర్థులుగా 46 వేల మంది, జెడ్పీటీసీ అభ్యర్థులుగా 4,770 మంది నామినేషన్లు వేశారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నామినేషన్లు కూడా తమ వాళ్లే వేశారంటున్నారని, బి ఫారం ఇచ్చినప్పుడే ఏ పార్టీ అన్నది తెలుస్తుందన్నారు. తన రాజకీయ జీవితంలో హింసకు తావులేదన్నారు. ఎన్నికల కమిషన్, ఈవీఎంలు, ఎస్ఐఆర్ (సర్)పై ప్రతిపక్షాల ఆరోపణలపై స్పందిస్తూ.. గెలిచినప్పుడు ఎవరూ మాట్లాడరని, ఓడిపోయినప్పుడు రాజకీయం కోసం మాట్లాడుతారని అన్నారు. కర్ణాటక, తెలంగాణ, కేరళ, తమిళనాడుల్లో వాళ్లు గెలిస్తే ఈవీఎంలు సక్రమంగా పని చేసినట్టని, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ గెలిస్తే సరిగా పనిచేయనట్టా అని ప్రశ్నించారు.

మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు..!



గ్లోబల్ వార్త - కడప

కడప నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, తదితర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కడప ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూములను అలాగే మౌలానా ఆజాద్ ఉర్దూ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, విద్యుత్ సౌకర్యం, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో మౌలిక వసతులు, అధికారుల రాకపోకలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, ఏజెంట్లకు అవసరమైన సౌకర్యాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమైన దశ అని, ఈ ప్రక్రియలో ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా, పూర్తి అప్రమత్తతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. భద్రతా చర్యల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, ఎన్నికల సామగ్రి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, కడప నగరపాలక సంస్థ కమిషనర్ డా. పి. భవానీ ప్రసాద్, డీఎస్పీ టి. భవానీ సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్‌పై మోదీ సెటైర్..

బ్యాలెట్ పేపర్‌తో ఎన్ని సీట్లు వచ్చాయంటూ పోస్ట్

కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రధాని మోదీ స్పందించారు. ఈ నాలుగు రాష్ట్రాల శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కకపోవడంతో ఆయన సోషల్ మీడియా యాప్ ఎక్స్ వేదికగా సెటైర్ వేశారు. 'బ్యాలెట్ పేపర్‌తో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నిసీట్లు గెలిచింది.. అంటూ ప్రధాని చురకలంటించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎమ్) ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్‌లతో మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని గత కొంతకాలంగా కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో బ్యాలెట్ పేపర్‌తో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నిసీట్లు సాధించిందంటూ మోదీ ఎద్దేవా చేశారు.

పంజాబ్‌లో కాల్పుల కలకలం.. ఒకరి మృతి



పంజాబ్‌లో తాజాగా కాల్పుల కలకలం రేగింది. కారులో వెళుతున్న వారిపై ఇద్దరు వ్యక్తులు అకస్మాత్తుగా కాల్పులకు దిగడంతో ఒకరు మృతి చెందారు. తార్న్ తరణ్ జిల్లాలోని అసల్ ఉత్తర్ గ్రామంలో బుధవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడిని గురుసేవక్ సింగ్‌గా గుర్తించారు. ఈ ఘటనలో గాయపడ్డ హర్‌కిరత్ సింగ్, సాజన్ సింగ్‌లకు ఖికీవింద్ ఆసుపత్రిలో చికిత్సను అందిస్తున్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, థార్ ఎస్‌యూవీలో వచ్చిన ఇద్దరు నిందితులు వాహనం దిగి మరోకారులోని వారిపై కాల్పులు జరిపారు. నిందితుల్లో ఒకరిని మంజీత్ సింగ్ అలియాస్ కట్టాగా పోలీసులు గుర్తించారు. అతడిపై ఇప్పటికే పలు క్రిమినల్ కేసులు ఉన్నట్టు వెలుగులోకి వచ్చింది. రెండో నిందితుడి వివరాలు మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. పట్టపగలు వీధిలో అందరూ చూస్తుండగా ఈ ఘటన జరగడంతో స్థానికంగా కలకలం రేగింది.నిందితులు ఎందుకు కాల్పులకు తెగబడిందీ ఇంకా తెలియరాలేదు. అసలేం జరిగిందో తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల పరిస్థితి గురించి కూడా తెలియాల్సి ఉంది. ఇటీవల ముంబైలో బాలీవుడు నటుడు టైగర్ ష్రాఫ్‌పై బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు కాల్పులకు దిగడం దేశవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక తనిఖీలు

అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్



గ్లోబల్ వార్త – శ్రీ సత్యసాయి జిల్లా

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించడం, అక్రమ కార్యకలాపాలను అరికట్టడం, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం లక్ష్యంగా బుధవారం సికె పల్లి మండలం ముస్తికోవెల గ్రామంలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ శ్రీ కె.వి. మహేష్ గారి ఆధ్వర్యంలో రామగిరి సీఐ మహమ్మద్ అలీ, ఎస్ఐ సత్యనారాయణ, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. గ్రామంలోని సమస్యాత్మక వ్యక్తులు, అనుమానితుల ఇళ్లతో పాటు అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్ గారు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ప్రజలందరూ సంయమనంతో వ్యవహరిస్తూ ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించడం, గొడవలు సృష్టించడం, బెదిరింపులకు పాల్పడటం లేదా అక్రమ కార్యకలాపాలకు పాల్పడటం వంటి చర్యలను సహించబోమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినా, ఎన్నికలకు సంబంధించి బెదిరింపులు లేదా అడ్డంకులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక నిఘా, తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

పులివెందులలో ఎన్నికల వేళ ఉద్రిక్తత

వైకాపా కార్యకర్త వాహనానికి దుండగుల నిప్పు

గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల పట్టణంలో ఎన్నికల వేడి తారస్థాయికి చేరింది. ప్రత్యర్థుల దాడులు, విధ్వంసాలతో నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నగరిగుట్ట ప్రాంతానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాగరాజుకు చెందిన శఖఎ 500 కారుకు గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టారు.ఈ ఘటనలో వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారనే కక్షతోనే టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని బాధితుడు నాగరాజు ఆరోపించారు.



అభివృద్ధి కొనసాగాలి– సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలి

గ్లోబల్ వార్త – లింగాల



లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి సతీమణి, లింగాల మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి విజయమే లక్ష్యంగా బోనాల, అంకెవానిపల్లె గ్రామాల్లో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సింహాద్రిపురం జడ్పీటీసీ సభ్యుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి , పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ లింగాల మండల టీడీపీ ఇంచార్జ్, కామ సముద్రం ఎంపీటీసీ దేవిరెడ్డి సంజీవ రెడ్డి ఇంటి ఇంటి తిరిగి సరళ దేవి ని గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసు కుంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సహకారంతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలనులిలి ప్రజలకు వివరించారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవికి మద్దతు తెలిపి, ఘనవిజయం చేకూర్చాలని ప్రజలను అభ్యర్థిస్తూ, అభివృద్ధి కొనసాగాలి సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలి కూటమి అభ్య ర్థులు గెలవాలి అంటూ ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు .ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలను చొప్పాంచొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అడ్డుకున్నారనే ఆరోపణలపై లోతైన (ఫిషింగ్ లేదా రోవింగ్) విచారణకు ఆదేశించ లేమని ధర్మాసనం స్పష్టం చేసింది. అభ్యర్థులను అన్యాయంగా నామి నేషన్ వేయకుండా అడ్డుకున్నారనే ఆరోపణలు వివాదాస్పదమైన వని, ప్రస్తుత విచారణ లో వాటిని పరిష్కరించలేమని ధర్మాసనం వ్యాఖ్యా నించింది. “మేం ఎలాంటి లోతైన విచారణకూ ఆదేశించలేం. భవిష్య త్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అనుస రించా ల్సిన మార్గదర్శకాలను విడుదల చేస్తాం.” అని జస్టిస్ సూర్య కాంత్ స్పష్టం చేశారు. సీసీటీవీ ఫుటేజీ భద్ర పరచడంతోపాటు ఎన్నికల ప్రక్రియను ప్రక్షాళన చేసేందుకు తగిన మార్గదర్శకాలు జారీ చేసే అంశం పరిశీలిస్తామని కోర్టు వెల్లడించింది. ఎస్ఈసీ ఫిర్యాదులపై స్పం దించి కొన్ని కేసుల్లో నామినేషన్ల గడువును పొడిగించిందని ధర్మాసనం గమనించింది. నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని ఆరోపించే అభ్యర్థులు ఆ విషయాన్ని కోర్టులో నిరూపించుకోవాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది. “ఇవి వివాదాస్పదమైన అంశాలు” అని బెంచ్ పేర్కొంది.

స్పష్టత లేని అంశంలో కలుగజేసుకోలేం

వైసీపీ తరఫునసీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్ వాదనలు వినిపించారు. అధికారులను ఆశ్రయించినప్పటికీ పెద్ద సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని తెలిపారు. ఇతర స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ దాదాపు 1,200 మంది అభ్యర్థులకు సంబంధించి వచ్చిన ఆరోపణ లను ప్రస్తావించారు. అయితే, ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఇలాంటి ఆరోపణలను వ్యక్తిగతంగా పరిశీలించలేమని ధర్మాసనం తేల్చేసింది. ‘స్పష్టత లేని ఈ అంశంలో కలుగజేసుకోలేం’అని వ్యాఖ్యానించింది. బాధితులు ఎన్నికల పిటిషన్ల ద్వారా తగిన పరిష్కారాలు పొందవచ్చని సూచించింది.

వ్యక్తిగత ఫిర్యాదులను స్వీకరిస్తూ పోతే అనిశ్చితే: లూథ్రా

రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ? లూథ్రా వాదనలు వినిపించారు. వ్యక్తిగత ఫిర్యాదులను స్వీకరిస్తూ పోతే ఎన్నికల ప్రక్రియలోనే అనిశ్చితి ఏర్పడుతుందన్నారు. ఎన్నికల సంఘం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నికలపై పదేపదే పిటిషన్లు దాఖలు చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. తగిన సమయంలో ఈ ఫిర్యాదులను పరిశీలించేందుకు వీలుగా సీసీటీవీ రికార్డింగ్‌లను భద్రపరచాలని ధర్మాసనం సూచించింది. పంజాబ్ ఎన్నికల కేసు తరహాలోనే ఇక్కడ కూడా ఉత్తర్వులు ఇవ్వాలని వైసీపీ తరపు న్యాయవాది మణిందర్ సింగ్ కోరారు. “పంజాబ్ కేసులో ధర్మాసనం విశ్రాంత న్యాయమూర్తిని నియమించి మార్గదర్శకాలు జారీ చేసింది. ఇక్కడి పరిస్థితులు అంతకంటే దారుణంగా ఉన్నాయి. ఒకే నోటిఫికేషన్ కింద జెడ్పీటీసీ సహా రెండో విడత ఎన్నికల్లో దాదాపు 1,600 మంది అభ్యర్థులకు గాను 1,200 మందిని నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. పంజాబ్ కేసు విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేయాలి.” అని విజ్ఞప్తి చేశారు. దీనికి లూథ్రా బదులిస్తూ, పంజాబ్ కేసు పరిస్థితులు వేరని వాదించారు. ప్రత్యేక పరిస్థితుల్లో ఇచ్చిన పాత తీర్పులు వేరని, ఎన్నికల ప్రక్రియ పరిరక్షణకు సమగ్ర మార్గదర్శకాలను జారీ చేస్తామని సీజేఐ తెలిపారు. వైసీపీ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణను ముగిస్తున్నట్టు ప్రకటించారు



పులివెందులలో టీడీపీ దౌర్జన్య రాజకీయం

ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

గ్లోబల్ వార్తలు – పులివెందుల

పులివెందుల నియోజకవర్గంలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ చేతగాని,దౌర్జన్య రాజకీయాలకు పాల్పడుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రత్యర్థుల ఆస్తులను లక్ష్యంగా చేసుకుని దహనం చేయడం,నామినేషన్లను అడ్డుకోవడం వంటి చీప్ పాలిటిక్స్‌కు తెరలేపారని ఆయన ధ్వజమెత్తారు. నామినేషన్లు వేయకుండా పోలీసులతో అడ్డంకులు, కాల్పులు ఒకవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వెళ్తే పోలీసులను అడ్డుపెట్టుకుని నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని అవినాష్ రెడ్డి ఆరోపించారు. నామినేషన్లు వేయాలని చూస్తే ఏకంగా AK-47లతో తమపై కాల్పులు జరిపే పరిస్థితికి దిగజారారని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రచారం చేసుకుని, ప్రజల మద్దతు కూడగట్టుకుని ఎన్నికల్లో గెలవాల్సిన టీడీపీ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గడిచిన 10 రోజులుగా వైఎస్సార్సీపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని క్రమపద్ధతిలో ఆస్తుల విధ్వంసానికి పాల్పడుతున్నారని అవినాష్ రెడ్డి వివరాలను వెల్లడించారు. ముందుగా సునీతక్క అనే మహిళా కార్యకర్తకు సంబంధించిన షాపును కాల్చివేశారని అదే షాపు సమీపంలో హరిబాబు అనే కార్యకర్తకు చెందిన రెండు బైకులను తగులబెట్టారన్నారు. 33వ వార్డుకు పోటీ చేస్తున్న తుగుట్ల మధు సుధన్ రెడ్డి పై పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థి భర్త నిరంజన్ రెడ్డికి చెందిన పెద్ద ట్రక్కును,అలాగే ఆయన ఇంటి పక్కనే ఉన్న వారి మినీ ట్రక్కును తగులబెట్టారని తాజాగా సీనియర్ కార్యకర్త,ముఖ్య నాయకుడు నాగరాజుకు చెందిన XUV 500 కారును సైతం నిప్పు పెట్టి పూర్తిగా దగ్ధం చేశారన్నారు. ఈ విధ్వంసాల వెనుక టీడీపీ కీలక నేతలు ఉన్నారని అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విజయ్, కిరికిరి బాషా,శీను వంటి వ్యక్తులు దాడులకు పాల్పడుతుంటే,వారి వెనుక ఉండి నడిపిస్తున్నది బీటెక్ రవి, నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌నేనని ఆయన ప్రత్యక్షంగా ఆరోపించారు.వారి అండ చూసుకునే ఈ విధ్వంసకర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విధమైన నీచ రాజ కీయాలతో కార్యకర్తలను, ప్రజలను తాత్కాలికంగా భయ పెట్టవచ్చని అనుకుంటే అది వారి భ్రమేనని, సమయం వచ్చినప్పుడు పులివెందుల ప్రజలు టీడీపీ నాయకులకు సినిమా చూపించి నియోజకవర్గం నుంచి తరిమికొట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ అరాచకాలకు పాల్పడిన వారినీ, చేయించిన వారినీ ఎవరినీ వదిలి పెట్టబోమని,చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని ఆయన గట్టి హెచ్చరిక జారీ చేశారు.



బొంగగాని భారతి యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం

గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల మండల పరిధిలో చంద్రగిరి హరిజనవాడ, గుండువారిపల్లి, యర్రబల్లె గ్రామాల్లో పులివెందుల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగగాని భారతి యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ. కొత్తపల్లె మాజీ సర్పంచ్ గంగాధర్ యాదవ్ సతీమణి, కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగగాని భారతి యాదవ్ కి మద్దతుగా నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అజ్జగుట్టు రవితేజ రెడ్డి , పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు సామకోటి ఆదినారాయణ పులివెందుల మండల టీడీపీ అధ్యక్షుడు మర్తల జగన్ మోహన్ రెడ్డి , ఈ. కొత్తపల్లె ఎంపీటీసీ పుష్పనాథ్ రెడ్డి , పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న కూటమి అభ్యర్థి బొంగగాని భారతి యాదవ్ కి ప్రజలు తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

రేపు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కలికిరికి రాక

గ్లోబల్ వార్త – కలికిరి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రేపు కలికిరికి రానున్నారు. ఈ నెల 28న బుధవారం మధ్యాహ్నం 2:15గంటలకు హైదరాబాద్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి బయలుదేరి 5:25 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి బయలుదేరి రోడ్డు మార్గం ద్వారా 6:45గంటలకు కలికిరి నివాసం కు చేరుకుంటారని ఆయన వ్యక్తిగతకార్యా క్రిష్ణప్ప తెలిపారు.

రబ్బర్ బుల్లెట్‌కు గాయపడిన యువకుడికి వైయస్ జగన్ పరామర్శ




గ్లోబల్ వార్త – పులివెందుల అర్బన్

పోలీసుల రబ్బర్ బుల్లెట్ తూటా తగిలి గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త గండికోట పవన్ కుమార్‌ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. పులివెందుల పట్టణానికి చెందిన గండికోట నాగభూషణం కుమారుడు పవన్ కుమార్,ఈ నెల 17న నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాల్లో పోలీసుల కాల్పులకు గురయ్యారు.ఆ సమయంలో కాలికి రబ్బర్ బుల్లెట్ బలంగా తగలడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. ?ప్రస్తుతం పులివెందుల పర్యటనలో ఉన్న వైయస్ జగన్‌ను బాధితుడు పవన్ కుమార్ స్వయంగా కలిసి,ఆ రోజు జరిగిన ఘటనను వివరించారు.పవన్ ఆరోగ్య పరిస్థితిని, గాయం నయమవుతున్న తీరును జగన్ అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి ఆందోళన చెందవద్దని,ధైర్యంగా ఉండాలని పవన్ కుమార్‌కు ఆయన ధైర్యం చెప్పారు. పార్టీ శ్రేణులు, నాయకత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తాయని ఈ సందర్భంగా స్పష్టమైన హామీ ఇచ్చారు.

పేదల బియ్యం దోచేసిన దొంగ కుటుంబం పేర్ని నానిది : కిరణ్ రాయల్



జనసేన కార్యకర్తలకు పై ప్రేమను పక్కనపెట్టి నీ కొడుకు పెళ్లి సంబధాలు చూడవయ్యా బందరులో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని టాక్. పేర్ని నాని తన పిన్ని విక్టోరియా ఆస్తులు దోచుకున్నాడు. పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నేతలు విమర్శలు చేయడం సమంజసం కాదు.పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేసే ముందు జగన్, పేర్ని నాని ఆత్మపరిశీలన చేసుకోవాలి. కార్యకర్తలను రెచ్చగొట్టేలా జగన్ వ్యాఖ్యలు చేయడం మాజీ సీఎం స్థాయికి తగదు.చొక్కాలు మడవడం, కాలర్లు ఎగరేయడం వల్ల ఎన్నికల్లో గెలవలేరు. గతంలో టీడీపీ, జనసేన కార్యకర్తలను పోలింగ్ బూత్‌లలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. ప్రజల వ్యతిరేకత వల్లే గత ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకు పరిమితమైంది.బంధుప్రీతి, పదవుల కేటాయింపులో వైసీపీ ప్రభుత్వమే ఉదాహరణగా నిలిచింది. అవినాష్ రెడ్డికి ఎంపీగా, సుబ్బారెడ్డికి టీటీడీ చైర్మన్‌గా పదవులు ఇచ్చింది మీరు కాదా?జగన్ హయాంలో పగలగొట్టడమే తెలు సు.. పవన్ కళ్యాణ్‌కు అభివృద్ధిని నిర్మించడం తెలుసు.పంచాయతీరాజ్ శాఖలో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. తుఫాన్ సమయంలో ప్రజల ప్రాణరక్షణకు పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత ఇచ్చారు. పవన్ కళ్యాణ్ కార్యాలయంలో 80-85 శాతం మంది జీతాలు తీసుకోకుండా పనిచేస్తున్నారు. జనసేన తరఫున 3 వేల మందికి పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వమే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తుంది. ఈరోజు సుద్దపుసల్లా జగన్ వ్యవహరించడం సిగ్గుచేటు. చిల్లరకొట్టు కిట్టుగాడు పేర్ని నాని సంబంధాల కోసం దేశవిదేశాలు తిరుగుతున్నారట.చిన్న కిట్టు దెబ్బకు అమ్మాయిలు రోడ్డుపైకి వచ్చేందుకు కూడా భయపడుతున్నారట.




ఈ నెల 29 నుంచి 'మకరవిళక్కు' ఆన్లైన్ బుకింగ్లు

శబరిమల మండల మకరవిళక్కు యాత్ర కోసం వర్చువల్ క్యూ బుకింగ్ తేదీలను అధికారులు ఖరారు చేశారు. ఈ నెల 29న ఉదయం పది గంటల నుండి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుంది. భక్తులు ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు అధికారిక పోర్టల్ ద్వారా బుక్ చేసుకోవాలి. నిలక్కల్-పంబ మార్గంలో రోజుకు 60 వేల మందికి, ఇతర మార్గాల్లో మూడు వేల మందికి అవకాశం కల్పించారు. ఆన్లైన్ బుకింగ్ ఉచితమని బోర్డు స్పష్టం చేసింది.బుకింగ్ చేసుకోలేని వారి కోసం కొన్ని ప్రాంతాల్లో స్పాట్ బుకింగ్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

అన్నమయ్య జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా ఆవుల మల్లికార్జున రెడ్డి

రాయచోటిప్రాంతానికి అవకాశం కల్పించిన పార్టీ అధిష్ఠానానికి గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఆవుల మల్లికార్జున రెడ్డి కృతజ్ఞతలు



గ్లోబల్ వార్త – రాయచోటి : రాయచోటిప్రాంతానికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ అన్నమయ్య జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఆవుల మల్లికార్జున రెడ్డిని ఎంపిక చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, చైర్‌పర్సన్ అభ్యర్థి ఆవుల మల్లికార్జున రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా బుధవారం తిరుపతిలో రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పీవీ మిథున్ రెడ్డిని గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఆవుల మల్లికార్జున రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో క్రియాశీలకంగా కొనసాగుతున్న ఆవుల కుటుంబానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా అవకాశం కల్పించడం హర్షణీయమన్నారు. రాయచోటి ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఈ కీలక అవకాశం కల్పించడం పట్ల పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమవుతోందని పేర్కొన్నారు.అయితే, రాయచోటి నియోజక వర్గంలో తాము నమ్ముకున్న కొంతమంది వ్యక్తులు పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా జెడ్పీటీసీ అభ్యర్థులుగా పోటీ నుంచి వైదొలగడం దురదృష్టకరమన్నారు.

అన్నమయ్య జిల్లాలో అత్యధిక జెడ్పీటీసీ స్థానాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

ఏడుదశాబ్దాల రాజకీయ వారసత్వం.. ప్రజాసేవే లక్ష్యంగా ఆవుల మల్లికార్జున రెడ్డి ప్రస్థానం!

విద్య,వ్యాపారఅనుభవంతో పాటు రాజకీయ నేపథ్యం.. ప్రజలతో సుదీర్ఘ అనుబంధం!

పెద్దమండెం జెడ్పీటీసీ అభ్యర్థిగా ఆవుల మల్లికార్జున రెడ్డి

ఆవులమల్లికార్జున రెడ్డి -- ఏడు దశాబ్దాల రాజకీయ వారసత్వం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన నాయకుడుఆవుల మల్లికార్జున రెడ్డి విద్యావంతుడు,వ్యాపారవేత్తగా గుర్తింపు పొందడంతో పాటు, ఏడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబానికి చెందిన వ్యక్తి.ఆయన తాతగారైన ఆవుల కొండారెడ్డి గారు పదేళ్ల పాటు సమితి అధ్యక్షుడిగా పనిచేయడంతో పాటు, ఎల్ఎన్‌బీ బ్యాంక్ చైర్మన్‌గా సేవలందించారు. ఆయన అన్నయ్య ఆవుల విష్ణు వర్ధన్ రెడ్డి మాజీ డీసీఎంఎస్ చైర్మన్‌గా పనిచేశారు. అలాగే, ఆయన వదిన మాజీ ఎంపీపీగా, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలి గా సంబేపల్లి మండలానికి సేవలందించారు.ఆవుల కుటుంబానికి దశాబ్దాలుగా ప్రజలతో సన్నిహిత సంబంధాలు, బలమైన రాజకీయ పునాది, ప్రజాసేవలో అనుభవం కలిగిన ఘనమైన వారసత్వం ఉంది. ఈ కుటుంబం ఉమ్మడి చిత్తూరు, ప్రస్తుత అన్నమయ్య జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా ప్రత్యేక గుర్తింపును కలిగి ఉంది.

అంతేకాకుండా, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారితో ఆవుల కుటుంబానికి దీర్ఘకాలంగా సన్నిహిత సంబంధాలు, బలమైన అనుబంధం కొనసాగుతోంది.అదేవిధంగా, పెద్దిరెడ్డి గారి కుటుంబం తోనూ ఆవుల కుటుంబానికి చాలాకాలంగా సత్సంబంధాలు, రాజకీయ అనుబంధం ఉన్నాయి. ఈ సంబంధాలు కుటుంబ రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి.అలాగే, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారి కుటుంబంతో ఉన్న అనుబంధం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో కొనసాగుతున్న రాజకీయ సంబంధాలు ఆవుల మల్లికార్జున రెడ్డి రాజకీయ ప్రయాణానికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. విద్య, వ్యాపార అనుభవం, రాజకీయ వారసత్వం, సీనియర్ నాయకులతో సత్సంబంధాలు, ప్రజలతో సన్నిహిత అనుబంధం కలగలిసిన ఆవుల మల్లికార్జున రెడ్డి పెద్దమండెం మండలం జెడ్పీటీసీ అభ్యర్థిగా ప్రజాసేవలో మరింత కీలక పాత్ర పోషించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

ఆవుల కుటుంబ రాజకీయ వారసత్వం -- ప్రజలతో అనుబంధం -- నాయకులతో సత్సంబంధాలు -- ప్రజాసేవే లక్ష్యం.

ముగిసిన ఉపసంహరణ..కడపలో 39కి 23 జడ్‌పిటిసిలు ఏకగ్రీవం

పులివెందుల నియోజకవర్గంలో 65 ఎంపిటిసిలకు 64 ఏకగ్రీవం



గ్లోబల్ వార్త – అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా జెడ్‌పిటిసి, ఎంపిటిసి స్థానాలకు నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో పలు స్థానాల్లో టిడిపి కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా నిలిచారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో 65 ఎంపిటిసి స్థానాలకు 64 ఏకగ్రీవమయ్యాయి. పలు జిల్లాల్లో ప్రత్యర్థి అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో బరిలో మిగిలిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి, వారికి రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.కడప జిల్లాలోని 39 జెడ్‌పిటిసి స్థానాలకు 23 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. టిడిపి 19 స్థానాలు, బిజెపి మూడు స్థానాలు, జనసేన ఒక చోట ఏకగ్రీవం చేసుకున్నాయి. బిజెపి తరపున జమ్మలమడుగు స్థానానికి సి.రాజేష్ రెడ్డి, జనసేన తరుపున కమలాపురం స్థానాన్ని మోటిమేర రాముడు ఏకగ్రీవమయ్యారు. పులివెందుల నియోజకవర్గంలోని 65 ఎంపిటిసి స్థానాలకు 64 ఏకగ్రీవమయ్యాయి. ఇక్కడ ఏడు జెడ్‌పిటిసి స్థానాలకు మూడు ఏకగ్రీవమయ్యాయి. వేంపల్లి మండలం అల్లిరెడ్డిపల్లె ఎంపిటిసి స్థానానికి మాత్రమే ఎన్నిక జరగనుంది.అనంతపురం జిల్లాలో 31 జెడ్‌పిటిసి స్థానాలకు 28 స్థానాలకు ఎన్నికలు జరగ నున్నాయి.

గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని మూడు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 96 మంది బరిలో నిలిచారు. గుత్తి మండలంలో 11 ఎంపిటిసి స్థానాలకు 11 ఏకగ్రీవమయ్యాయి. శ్రీసత్యసాయి జిల్లాలో 32 జెడ్‌పిటిసి స్థానాలకు 141 మంది పోటీపడుతున్నారు. పల్నాడు జిల్లాలో మొత్తం 28 జెడ్‌పిటిసి స్థానాలకు 18 ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన పదిలో నాలుగు స్థానాల్లో సిపిఎం అభ్యర్థులు బరిలో ఉన్నారు. వైసిపి కేవలం ఏడు స్థానాల్లోనే పోటీ పడుతుంది. చిత్తూరు జిల్లాలో మొత్తం 27 జెడ్‌పిటిసి స్థానాలకు గాను మూడు స్థానాలను ఏకగ్రీవంగా టిడిపి కైవసం చేసుకుంది. 24 స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. విజయనగరం జిల్లాలో రాజాం మండలంలో రెండు, రేగిడిలో నాలుగు ఎంపిటిసి స్థానాలు, తెర్లాం మండలంలో రెండు, వంగర మండలంలో ఒక స్థానంలో టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. జిల్లాలోని మొత్తం 27 జెడ్‌పిటిసి స్థానాలకు 103 మంది బరిలో నిలిచారు. శ్రీకాకుళం జిల్లాలో 30జెడ్‌పిటిసి స్థానాల్లో 95మంది బరిలో ఉన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని అన్ని ఎంపిటిసి, జెడ్‌పిటిసి స్థానాల్లో పోటీ నెలకొంది. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెద్దగుమ్మలూరు ప్రాదేశికం నుంచి టిడిపి ఎంపిటిసి అభ్యర్థిగా పోటీలో ఉన్న మేజర్ల అనిల్ వర్మ ఏకగ్రీవమయ్యారు. ఏలూరు జిల్లా పెదవేగి జెడ్‌పిటిసిగా ఎమ్మెల్యే చింతమనేని కుమార్తె నవ్యశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలోని కాళ్ల మండలంలో 19 ఎంపిటిసి స్థానాలకు పది స్థానాల్లో టిడిపి కూటమి కైవసం చేసుకుంది.

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

కడపలో 39కి 23 జడ్‌పిటిసిలు ఏకగ్రీవం

– పులివెందుల నియోజకవర్గంలో 65 ఎంపిటిసిలకు 64 ఏకగ్రీవం

– బోనుపల్లె , కొమరోలు-1లో సిపిఎం కైవసం 1

రెండు ఎంపిటిసి స్థానాలు సిపిఎం కైవసం

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం బోనుపల్లె ఎంపిటిసిగా సిపిఎం అభ్యర్థి సి.చాముండేశ్వరి, మార్కాపురం జిల్లా కొమరోలు-1 ఎంపిటిసి స్థానానికి సిపిఎం అభ్యర్థి నాగమణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం బండపల్లి ఎంపిటిసి అభ్యర్థిగా సిపిఎం తరపున ఎం. కాంత నామినేషన్ వేశారు. నామినేషన్ రోజు అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాయని చెప్పిన అధికారులు, చివరికి ఇండిపెండెంట్‌గా ప్రకటించారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని, సిపిఎం అభ్యర్థిగా ప్రకటించకపోతే ఎన్నిక నిలుపుదల చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ గంగరాజు డిమాండ్ చేశారు. మార్కాపురం జిల్లా మార్కాపురం మండలంలోని పదిహేను ఎంపిటిసి స్థానాలకు నామినేషన్ల ఉపసంహరణ ముగిసే సమయానికి కొద్ది నిమిషాల ముందు టిడిపి నేతలు కాకర్ల శ్రీనివాసులు, జవ్వాజి రామాంజులరెడ్డి ఎంపిడిఒ కార్యాలయంలోకి వెళ్లి వైసిపి పోటీ చేసిన తొమ్మిది ఎంపిటిసి స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల బి.ఫారాలను చించివేశారు. వైసిపి నేతల ఫిర్యాదు మేరకు బీ.ఫారాలను ఎంపిడిఒ కార్యాలయానికి మార్కాపురం ఆర్‌డిఒ చేరుకుని పరిశీలించారు. డిఎస్‌పి నిమ్మగడ్డ సత్యనారాయణ, సిఐ అల్తాఫ్ హుస్సేన్, తహశీల్దార్ కే చిరంజీవి తదితరులు విచారణ చేపట్టారు. బి.ఫారాలను చించివేసిన ఇద్దరు టిడిపి నేతలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సీఈసీకి సుప్రీం షాక్.. 14 అభ్యంతరాలపై విచారణ!



గ్లోబల్ వార్త – న్యూఢిల్లీ: సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని కోరిన రాహుల్ గాంధీ సహా ఇండియా బ్లాక్ నేతల పిటిషన్ పై ఈసీకి సుప్రీం నోటీసులు జారీ చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై దాఖలైన పిటిషన్ల విచారణను సుప్రీంకోర్టు దీపావళి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది.ఎన్నికల సంఘం (ఈసీఐ) తీసుకున్న నిర్ణయాల్లో మిగిలిన ఇద్దరు కమిషనర్ల అభ్యంతరాలను పట్టించుకోలేదన్న ఆరోపణలపై ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సవాలు చేస్తూ రాహుల్ గాంధీతో పాటు మరో 12 మంది ప్రతిపక్ష నేతలు వేసిన పిటిషన్లను కూడా సుప్రీంకోర్టు విచారిస్తోంది. పిటిషనర్లు ఎన్నికల సంఘం అఫిడవిట్‌పై 10 రోజుల్లోగా తమ సమాధానాలు సమర్పించాలని ఆదేశించింది.అదనపు అఫిడవిట్ దాఖలు చేసేందుకు ఎన్నికల సంఘానికి గడువు ఇచ్చింది.

14 నిర్ణయాలపై అభ్యంతరాలు!

ఎన్నికల సంఘం బహుళ సభ్యుల సంస్థ అయినందున, ముగ్గురు కమిషనర్ల సమ్మతి లేకుండా కీలక నిర్ణయాలు తీసుకోకూడదని పిటిషనర్లు వాదిస్తున్నారు. 2025 అక్టోబర్ నుంచి 2026 ఆగస్టు వరకు ఎస్ఐఆర్‌కు సంబంధించిన పలు అంశాల్లో మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి కనీసం 14 అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు పిటిషన్లలో పేర్కొన్నారు. అయినప్పటికీ ఆ నిర్ణయాలు ఎన్నికల సంఘం పేరుతో తీసుకున్నారని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవంగానే తీసుకున్నామని కోర్టుకు సమర్పించిన కౌంటర్ అఫిడవిట్‌లో స్పష్టం చేసింది. జ్ఞానేశ్ కుమార్‌ను సస్పెండ్ చేయాలంటూ..సీఐ నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకోలేదా అనే అంశాన్ని పరిశీలించేందుకు ఎన్నికల సంఘం అసలు రికార్డులను తనిఖీ చేయాలని పిటిషనర్ రాకేశ్ కుమార్ సింగ్ కోరారు. వివాదాస్పద నిర్ణయాలు రాజ్యాంగ, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మధ్యంతర ఉపశమనంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ సస్పెన్షన్‌ను కోరారు. మరోవైపు, ఎస్ఐఆర్ ప్రక్రియను కోర్టు తుది నిర్ణయం తీసుకునే వరకు నిలిపివేయాలని ప్రతిపక్ష నేతలు తమ పిటిషన్లలో విజ్ఞప్తి చేశారు.

ఫారం-6 ట్యాంపరింగ్‌పై ఆరోపణలు

ఎన్నికల సంఘం (ఈసీ) పనితీరుపై దాఖలైన పిటిషన్ల విచారణలో ఆన్‌లైన్ ఫారం-6లో ట్యాంపరింగ్ జరిగిందని సీనియర్ న్యాయవాదులు మేనకా గురుస్వామి, అభిషేక్ సింఘ్వి సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. ఫారం-6 ట్యాంపరింగ్‌కు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిందంటూ ఈసీ ప్రెస్‌నోట్ విడుదల చేసిందని గురుస్వామి ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) స్పష్టం చేశారు. ఈసీ సమాధానంలో తమ ఆరోపణలకు బలం చేకూర్చే అంశాలున్నాయని పేర్కొన్న గురుస్వామి, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేయాలని కోరారు. అయితే, ఆమె వాదనలను ఈసీ తరఫు సీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్ వ్యతిరేకించారు. రిజాయిండర్ దాఖలుకు వారం రోజుల సమయం కావాలని ఈసీ కోరగా, 10 రోజుల సమయం కావాలా అని సీజేఐ ప్రశ్నించారు. దీపావళి సెలవులను ఉపయోగించుకుని రిజాయిండర్ దాఖలు చేయాలని సూచించారు. తదుపరి విచారణను నవంబర్ 17కు వాయిదా వేసినట్లు సమాచారం.

డోలా సేన్ పిటిషన్ కూడా జత

తృణమూల్ కాంగ్రెస్ నేత డోలా సేన్ దాఖలు చేసిన తాజా పిటిషన్‌పై కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల సంఘం పనితీరుతో పాటు ఫారం-6కు సంబంధించిన అంశాలను ఆమె పిటిషన్ ప్రస్తావించింది. బిహార్, పశ్చిమ బెంగాల్‌లలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలు ఇందులో ఉన్నాయని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇలాంటి పిటిషన్లపై ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు ధర్మాసనం పేర్కొంది. విచారణ సందర్భంగా అనవసర వాదనలు చేయవద్దని న్యాయవాదిని ప్రధాన న్యాయమూర్తి హెచ్చరించారు. కోర్టు మర్యాదల హద్దులు దాటితే పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

దీపావళి తర్వాతే తదుపరి విచారణ

ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. ఎన్నికల సంఘం అదనపు అఫిడవిట్ దాఖలు చేయడానికి 14 రోజుల గడువు ఇచ్చినట్లు విచారణ సందర్భంగా వెల్లడైంది. పిటిషనర్లు మాత్రం 10 రోజుల్లో తమ సమాధానాలు సమర్పించాలి. అనంతరం ఈ కేసును దీపావళి సెలవుల తర్వాత విచారించనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలు, ఎన్నికల సంఘం నిర్ణయాల చట్టబద్ధతకు సంబంధించిన అంశాలపై తదుపరి విచారణలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



ప్రజా ఆమోదంతో జడ్పీటీసీ విజయం సాధిస్తాం!

మోపూరి బైరేశ్వర స్వామికి పూజలు.. టీడీపీ ప్రచారం

గ్లోబల్ వార్త – వేముల

వేముల మండలం ప్రజల ఆదరణ, ఆశీస్సులతో జడ్పీటీసీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వేముల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి దేవి ఎన్నికల ప్రచారాన్ని బుధవారం మోపూరి బైరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. చాగలేరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బొగ్గుల భాస్కర్ రెడ్డి సతీమణి అయిన విజయలక్ష్మి దేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీ నేతలు పేర్ల పార్థసారథి రెడ్డి, మబ్బుచింతలపల్లి శ్రీనాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిట్టిబోయిన బ్రహ్మయ్య, పేర్ల శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాలుగు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం

ప్రత్యేక పూజల అనంతరం నల్లచెరువుపల్లి, నారేపల్లి, కొండ్రెడ్డిపల్లె, పెండ్లూరు గ్రామాల్లో టీడీపీ నాయ కులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి దేవికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వేముల మండల క్లస్టర్ కో-కన్వీనర్ కూనపురి శివరామ్, కొండ్రెడ్డిపల్లె విజయ భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, నారేపల్లి రమణారెడ్డి, నల్లచెరువుపల్లి రెడ్డి, యేసు, వెంకటేశు, బాల పుల్లారెడ్డి, ధనేశ్వర్ రెడ్డి, పెండ్లూరు చంద్రవర్ధన్ రెడ్డి, నాగభూషణం రెడ్డి, పెర్నపాడు చిన్న అంకిరెడ్డి, గూడూరు రవిశంకర్ రెడ్డి, రాగిపిండి సుధాకర్ రెడ్డి,చాగలేరు రామచంద్ర, చంటి, దుగ్గన్నగారిపల్లె నాగభూషణం రెడ్డి, గుండ్లపల్లె గంగిరెడ్డి, కొత్తపల్లె రమణారెడ్డి, గొండిపల్లె నాగభూష ణం రెడ్డితో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొనడంతో ఆయా గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది.



గురుకుల పాఠశాల బాలురు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల బెస్తవారిపల్లి నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పులివెందుల బాయ్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో గురుకుల విద్యార్థులు సెలెక్ట్ కావడం చాలా సంతోషం దీనికి కళాశాల ప్రిన్సిపాల్ సి.నరసింహులు మరియు వైస్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.సోమవారం మరియు మంగళవారం జరిగిన వంటి ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ కడప జిల్లాలో మునిసిపల్ స్టేడియం జరిగిన వంటి ఖో ఖో , కబడ్డీ పోటీలలో ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ కావడం జరిగిందని, ఎస్ జి ఎఫ్ అండర్ 14 ఖో ఖో లో ఐదు మంది విద్యార్థులు వెంకటకృష్ణ, సునీల్, అభిచరణ్, మాధవ్, మహేష్ రాష్ట్రస్థాయికి సెలెక్టర్ కావడం జరిగింది. ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఖో ఖో లో నలుగురు విద్యార్థులు సాయి కృష్ణ, హేమంత్, హర్షవర్ధన్, సజీవరాజ్ రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. ఎస్ జి ఎఫ్ అండర్ 17 కబడ్డీ పోటీలలో మనోజ్ , హర్షవర్ధన్, అనుదీప్, నరేంద్ర రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. ఎస్ జి ఎఫ్ అండర్ 14 కబడ్డీ పోటీలలో శ్రుతి కీర్తన్ రాష్ట్రస్థాయికి సెలెక్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పిడి బి.రామిరెడ్డి. మరియు పిటి డి.సురేంద్ర మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



ఇంటింట ప్రచారం చేపట్టిన 6వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి వెంకట శివ

గ్లోబల్ వార్త – కడప

కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి వేయించి వెంకట శివ ను గెలిపించి టౌన్ ప్ స్థానిక సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డ్ అధికారులు గుర్రప్ప గోపాల్ సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర స్థానికులు శశి ప్రభ ,అపర్ణలు కోరారు. కడప నగరపాలక సంస్థ ఎన్నికల్లో 6వ డివిజన్ సీపీఐ కార్పొరేటర్ అభ్యర్థి అడ్వకేట్ ఎన్. వెంకట శివకు మద్దతుగా సింగపూర్ టౌన్షిప్ లో రిటైర్డ్ అధికారులు, ప్రజాస్వామ్య వాదులతో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ, 6వ డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు , ప్రజాస్వామ్యవాదులు బలపరిచిన సీపీఐ అభ్యర్థి యన్.వెంకట శివకు ప్రజలు మద్దతు తెలిపి, కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 6వ డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధి అవసరమన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమాలలో ఉంటూ అనేక విద్యా రంగ నిరుద్యోగ సమస్యలు, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ డివిజన్ మౌలిక సదు పాయాల అభివృద్ధికి కృషి చేయడమే లక్ష్యంగా వెంకట శివ ఎన్నికల బరిలో నిలిచారన్నారు. సింగపూర్ టౌన్షిప్ ప్రాంత ప్రజలు ఎన్నికల ప్రచారంలో భాగస్వాములై సీపీఐ అభ్యర్థికి తమ మద్దతు తెలియజేసి కంకి కొడవలి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తఈ ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి వెంకట శివ తో పాటు రిటైర్డ్ గెజిటెడ్ అధికారులు గోపాల్, గుర్రప్ప, శశి ప్రభ ,అపర్ణ ,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగసుబ్బారెడ్డి,బాదుల్లా, సిపిఎం నాయకుడు గోవిందు సిపిఐ నాయకులు బ్రహ్మం, మల్లికార్జున, నారాయణ, భాగ్యలక్ష్మి, రాముడు, దస్తగిరమ్మ, రమణమ్మ, ప్రదీప్ పాల్గొన్నారు.



నామినేషన్ల రిగ్గింగ్ తెలుగుదేశం పార్టీ ఘనత

వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

గ్లోబల్ వార్త – పులివెందుల

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని నామినేషన్ రిగ్గింగ్ ప్రక్రియకు తెలుగుదేశం పార్టీ తెర లేపిందని, న్యాయపరమైన ఎన్నికల నిర్వహణకు వ్యవస్థలు పనిచేయాలని పులివెందుల వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని పులివెందుల పట్టణ పరిధిలో చోటుచేసుకుంటున్నటువంటి సంఘటనలపై మీడియా ద్వారా ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ గతంలో ఎన్నడూ చూడని అరాచకపు పరిస్థితులను పులివెందులలో నేడు చూస్తున్నామని, పులివెందులలో కూటమి ప్రభుత్వ పెద్దలు పోలీసు వ్యవస్థ ద్వారా ప్రజాస్వామ్య హక్కులను భంగపరిచే విధంగా నామినేషన్ ప్రక్రియనే రిగ్గింగ్ చేస్తున్నారని, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన మొదటిరోజు 20 వార్డులకు మరియు చైర్మన్ అభ్యర్థిత్వానికి నామినేషన్ వేయడం జరిగిందని అనంతరం జరిగిన సంఘటనలో పోలీసుల పక్షపాత వైఖరి కారణంగా రెండు రోజులపాటు నామినేషన్లను వేసేందుకు అవకాశం అందించలేదని ఇటువంటి పరిణామాలు సరికాదని, వైకాపా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను మరియు సానుభూతిపరులను టార్గెట్ చేస్తూ ఆస్తుల ధ్వంసం కార్యక్రమాలకు భయభ్రాంతులను చేశారని ఏది ఏమైనప్పటికీ పులివెందుల ప్రజలు తమ వైపే ఉన్నారని తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో అనేక హోదాలలో పులివెందుల ప్రజలకు సేవలు అందించానని, పులివెందులలో జగన్మోహన్ రెడ్డి పర్యటన కార్యకర్తలకు భరోసా కల్పించడంలో ఎంతగానో దోహదపడిందని తెలియజేశారు.



పులివెందులలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు

గ్లోబల్ వార్త – పులివెందుల

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా.. బుధవారం పులివెందుల లోని జేఎన్‌టీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి... జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, కౌంటింగ్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ల



వైసీపీ నుండి టీడిపిలోకి 30 కుటుంబాలు చేరికలు

పార్టీ కండువా కప్పి ఆహ్వానించినబీటెక్ రవి

గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీలోని నగరిగుట్టకు చెందిన కావేటి కొండప్ప, శ్రీనివాసులు, ఎస్ పెంచలయ్య ఆధ్వర్యంలో 30 కుటుంబాలు రాష్ట్ర హజ్, ఉర్దు అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా, తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన బీటెక్ రవి. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నాను. ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా పులివెందుల అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం అని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు నగరిగుట్ట ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రెండవ వార్డులో తెలుగుదేశం పార్టీ నేతల ప్రచారం

గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పోరులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి సహకరించి అభివృద్ధి ఫలాలను అందుకోవాలని తెలుగుదేశం పార్టీ నేతలు ఇంటింటా ప్రచారంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా బుధవారం పట్టణ పరిధిలోని రెండో వార్డులో తూగుట్ల సంధ్య, వాడు ఇంచార్జ్ మల్లికార్జున రెడ్డి, కౌన్సిలర్ అభ్యర్థి కవిత తదితరుల ఆధ్వర్యంలో పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని కావున కౌన్సిలర్ అభ్యర్థిగా కవిత మరియు చైర్పర్సన్ అభ్యర్థిగా తూగుట్ల గీతా కుమారికి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెదేపనేతలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



తీరం దాటిన ఆర్నబ్ తుఫాన్

ఉత్తర కోస్తాకు భారీ వర్ష సూచన

గ్లోబల్ వార్త -అమరావతి

ఏపీలో అల్లకల్లోలం సృష్టిస్తోన్న ఆర్నబ్ అతి తీవ్ర తుఫాన్ తీరాన్ని దాటింది. యానాంకు నైరుతి దిశలో నరసాపురానికి సమీపంలో తుఫాన్ తీరం దాటినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. తీరం దాటే సమయంలో అతి తీవ్ర తుఫాన్.. తీవ్ర తుఫాన్‌గా బలహీనపడినట్లు పేర్కొంది. తుఫాన్ ప్రభావంతో ఉత్తరకోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు కూడా సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆర్నబ్ తుఫాన్ తీరం దాటినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు.

ఏపీపై తుఫాన్ ప్రభావం.. పలు జిల్లాలో భారీ వర్షపాతం

ఏపీపై ఆర్నబ్ తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. దాదాపు 36 ప్రాంతాల్లో 143 చోట్ల అత్యంత భారీ వర్షాలు, 205 ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. అనకాపల్లి, విజయనగరం, విశాఖ జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది.



చైర్మన్ పీఠం వైఎస్సార్‌సీపీదే

వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మ

గ్లోబల్ వార్త - పులివెందుల

పులివెందుల మున్సిపల్ ఎన్నికల సమరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మ పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను నేరుగా కలుస్తున్నారు. దోబీ ఘాట్ సమీప ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని,ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మేమే వచ్చి మీకు ఓటు వేస్తాం అని భరోసా ఇస్తున్నారని ప్రమీలమ్మ తెలిపారు. గతంలో తాము చేసిన అభివృద్ధి,నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండటమే తమకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.?స్థానిక ప్రజలు ఏ సమస్య వచ్చినా వైఎస్ మనోహర్ రెడ్డి గారి వద్దకు వస్తే సానుకూలంగా స్పందించి పరిష్కరించేవారని గుర్తుచేశారు.?తాగునీటి సరఫరా,డ్రైనేజీ తదితర మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించిన చరిత్ర వైఎస్సార్‌సీపీకి ఉందని వివరించారు.?నామినేషన్ల సమయంలో పలు రకాల ఇబ్బందులు ఎదురైనప్పటికీ ప్రజల మద్దతు తమకే ఉందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎన్ని కుతంత్రాలు, ఇబ్బందులు సృష్టించినా ప్రజల ఆశీస్సులతో పులివెందుల మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

'జగన్‌ది వీధి రౌడీ భాష'

ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విమర్శలు



గ్లోబల్ వార్త - అమరావతి :

పులివెందులలో మాజీ సీఎం జగన్ మాట్లాడిన భాష ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని... ఒక వీధి రౌడీలా మాట్లాడు తున్నారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌లో అహంకారం, విధ్వంసకర ధోరణి మారలేదని విమర్శించారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకే 'జగన్ 2.0' అంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. సొంత ఇలాకా పులివెందుల స్థానిక ఎన్నికల్లోనూ వైసీపీ తుడిచిపెట్టుకుపోయిందన్నారు. ఏక గ్రీవాలు అయితే టికెట్ ఇవ్వనన్న జగన్.. పులివెందులలో క్లీన్ స్వీప్ అయితే తన సీటుపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నమోదు చేస్తున్న విజయాలే 2029 సార్వత్రిక ఎన్నికలకు బలమైన పునాదని ఎమ్మెల్యే తెలిపారు. అక్రమాస్తులు, భూ కుంభకోణాలు, లిక్కర్ కేసుల విచారణ భయంతోనే బజార్లోకి రమ్మంటూ కార్యకర్తలను జగన్ రెచ్చగొడుతున్నారని ఫైర్ అయ్యారు. ఓటమిని విశ్లేషించుకోకుండా ప్రజలపైనే తప్పు నెడుతూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. తల్లిని, చెల్లిని రోడ్డుపైకి తెచ్చి, మేన కోడలి పెళ్లిని అడ్డుకున్న వ్యక్తి మహిళా సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూర మన్నారు. విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఎన్నికల అధికారులను బెదిరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పార్టీకి భవిష్యత్తు లేదన్న తీవ్ర అభద్రతా భావంతోనే జగన్ అసహన ప్రసంగాలు చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నాయకత్వంలో అమరావతి నిర్మాణం, పరిశ్రమలతో రాష్ట్రం పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

కూటమిది చేతల ప్రభుత్వం, వైకాపాది మాటల ప్రభుత్వం

పులివెందుల సభలో బీటెక్ రవి ఆగ్రహం



గ్లోబల్ వార్త - పులివెందుల

పులివెందులలో దశాబ్దాల కుటుంబ పాలనకు స్వస్తి పలకాలని, జగన్మోహన్ రెడ్డి మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని, కూటమిది చేతల ప్రభుత్వం వైకాపాది మాటల ప్రభుత్వమని, పులివెందుల ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే అన్ని విధాల అభివృద్ధి చేసి మీ ముందు నిలబడతామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా పూల అంగళ్ల సర్కిల్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి), సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగించారు.వైఎస్సార్‌సీపీ హయాంలో మున్సిపాలిటీలోని మొత్తం 33 వార్డులను ఏకగ్రీవం చేసుకున్నప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ ఏమైనదని, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభ రోజున వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేసుకున్నారని, మరుసటి రోజు టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి అభ్యర్థులు నామినేషన్ల కేంద్రానికి వెళ్లిన సమయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు గతంలో నాపై అక్రమ కేసులు పెట్టారని, తాడేపల్లిగూడెంకు పరిమితం అయిన జగన్ ఇప్పుడు కార్యకర్తల గురుంచి ఆలోచన శోచనీయమని, గత ప్రభుత్వం లో వైసీపీ కార్యకర్తలకు బిల్లు లు రాక ఇబ్బంది పడ్డారని, జగన్ నువ్వు నేర్పిన విద్యే నిరజాక్ష అంటున్నారు ప్రజలు చర్చించుకుంటున్నారని, సొంత చెల్లికే అన్యాయం చేసిన జగన్, సొంత చెల్లి బెంగళూరు ప్యాలస్ లో పెళ్లి చేసుకుంటుంటే ఓరవడం లేదని, జగనన్న ఇళ్లలో అక్రమాలకు పాల్పడింది వైసీపీ ప్రభుత్వమేనని, జగనన్న ఇళ్లకు 35 వేలు అక్రమంగా వసూలు చేశారని, పులివెందుల నగిరి గుట్టలో నివాసం ఉన్నవాళ్లకు రిజిస్ట్రేషన్ చేయిస్తామని, ఆర్య వైశ్యులను అన్ని విధాలా వాడుకుని వదిలేశారని విమర్శించారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ వైయస్ కుటుంబం వివేకానంద రెడ్డి హత్యపై వాడిన డ్రామాలు అన్ని ఇన్ని కావని గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నాల్లో వారు అభాసపాలయ్యారన్నారు. మాజీ జెడ్పిటిసి మా రెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి గీతా కుమారిని మరియు కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల మధుసూదన్ రెడ్డి, చైర్ పర్సన్ అభ్యర్థి గీతా కుమారి, పేర్ల పార్థసారథి రెడ్డి, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా, పుష్పనాథ రెడ్డి, అమర్ మరియు ఇతర తెదేపా నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రైతులకు అండగా నిలవాలి

గ్లోబల్ వార్త - అమరావతి :

ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో పంటల సంరక్షణపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ ప్రభావంతో పంటలకు నష్టం వాటిల్లకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామస్థాయి వ్యవసాయ సహాయకుడి నుంచి ఉన్నతా ధికారుల వరకు ప్రతి ఒక్కరూ రైతులకు అండగా నిలవాలన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలు, కోసిన ధాన్యం, నిల్వలు దెబ్బతినకుండా రైతులను అప్రమత్తం చేయాలని తెలిపారు. వాతావరణం అనుకూలించిన వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకోవాలని మంత్రి ఆదేశించారు. నీటమునిగిన పంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని.. పొలాల్లో నిలిచిన నీటిని తొలగించాలని మంత్రి తెలిపారు. తుఫాన్ అనంతరం పంటల పునరుద్ధరణకు అవసరమైన సాంకేతిక సహాయాన్ని రైతులకు అందించాలన్నారు. గ్రామాలవారీగా, పంటలవారీగా, రైతులవారీగా నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని వెల్లడించారు. అర్హులైన ప్రతి రైతుకూ ప్రభుత్వ సహాయం సకాలంలో అందేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు భరోసా కల్పించడమే అధికారుల ప్రథమ కర్తవ్యమని.. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యానికి తావులేకుండా సమన్వయంతో పని చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.



పెద్దారెడ్డి కోటకు బీటలు

తిమ్మంపల్లి ఎంపీటీసీ టీడీపీకి ఏకగ్రీవం

గ్లోబల్ వార్త - యల్లనూరు(అనంతపురం) తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కంచుకోట తిమ్మంపల్లిలో టీడీపీ జెండా ఎగిరింది. నాలుగు దశాబ్దాలుగా ఏకచక్రాధిపత్యం వహిస్తున్న పెద్దారెడ్డి కోటలో తొలిసారి టీడీపీ పాగా వేసింది. యల్లనూరు మండల చరిత్రలో ఇప్పటివరకు ఒక ఎంపీటీసీ స్థానాన్ని కూడా గెలవని టీడీపీ... తిమ్మంపల్లి ఎంపీటీసీ స్థానాన్ని ఏకగ్రీవం చేసుకుంది. 1986లో మండల వ్యవస్థ ఏరాటైంది. ఈ 40 సంవత్సరాలలో కాంగ్రెస్, ఆ తర్వాత వైసీపీ అభ్యర్థులే గెలుస్తూ వచ్చారు. ఈ ఎన్నికల్లో పది ఎంపీటీసీ స్థానాలకు 33 మంది నామినేషన్లు వేశారు. అందులో 13 మంది వైసీపీ, 20మంది టీడీపీవారు ఉన్నారు. తిమ్మంపల్లి ఎంపీటీసీ స్థానానికి ముగ్గురు నామినేషన్ వేశారు. వైసీపీ అభ్యర్థి అరుణ సోమవారం, మరొక అభ్యర్థి దేవి మంగళవారం తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో టీడీపీ అభ్యర్థి లక్ష్మిదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అర్షద్ వలి ప్రకటించారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో ఇది సాధ్యమైందని శ్రేణులు అంటున్నాయి.

ఎక్కడున్నావ్ ప్రకాష్..

వేట ప్రారంభించిన మూడు బృందాలు

గ్లోబల్ వార్త - అనంతపురం



పోలీసులను నోటికొచ్చినట్లు మాట్లాడిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం పోలీసులు వేట మొదలెట్టారు. ఆయన్ను అరెస్టు చేసేందుకు మూడు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఈమేరకు పలు రాష్ట్రాల్లో పోలీసు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. రాప్తాడు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఈ నెల 25న పోలీసులను కించపరుస్తూ, పరుష పదజాలంతో దూషించిన విషయం తెలిసిందే. 'తోపుదుర్తి' వైఖరిని జిల్లా పోలీసు అధికారుల సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆయన వ్యాఖ్యను జిల్లా పోలీస్ శాఖ సీరియస్‌గా తీసుకుంది. ఆయన గతంలో కూడా పలుమార్లు పోలీసులపై నోరు పారేసు కున్నారు. తోపుదుర్తికి చెందిన ఓ యువకుడి హత్య కేసులో ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజాను అరెస్టు చేసినప్పుడు కూడా ఆయన ఇలాగే మాట్లాడారు. పదేపదే పోలీసు లను లక్ష్యంగా చేసుకుని ఆయన మాట్లాడుతూ వస్తున్నారు. తాజాగా ఎన్నికల వేళ ఆయన మరోసారి దారుణంగా పోలీసులను దూషించాడు. రెచ్చగొట్టేలా మాట్లాడటంతో ఆయనపై కేసు పెట్టి, అరెస్టు చేసేందుకు పోలీస్ శాఖ సిద్ధమైంది.



ప్రాణాలకు తెగించి

పోరాడిన వీరుడికి సత్కారం

ప్రాణాలకు తెగించి ప్రయాణికులను కాపాడిన పైలట్‌కు అరుదైన గౌరవం లభించింది. ఫ్లైదుబాయ్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ సాహసానికి యూఏఈ ప్రభుత్వం 'ఆర్డర్ ఆఫ్ జాయెద్ ×× - ఫస్ట్ క్లాస్' పురస్కారంతో సత్కరించింది. ప్రమాద సమయంలో ధైర్యం చూపిన విమాన సిబ్బందికి కూడా గౌరవం దక్కింది.



డబ్ల్యూబీబీఎల్: బ్రిస్బేన్ హీట్ జట్టులో భారత క్రికెటర్‌కు చోటు!

ఆస్ట్రేలియా వేదికగా జరురుగుతున్న ప్రతిష్ఠాత్మక మహిళల బిగ్‌బాష్ లీగ్-2026 టోర్నమెంట్‌లో భారత మహిళా క్రికెటర్ యస్తికా భాటియా చేరనుంది. బ్రిస్బేన్ హీట్ జట్టు స్టార్ ఆల్ రౌండర్ జెస్ జోనాసెన్ తుంటి గాయం కారణంగా ఈ సీజన్‌కు పూర్తిగా దూరమైంది. ఆస్ట్రేలియా వేదికగా జరురుగుతున్న ప్రతిష్ఠాత్మక మహిళల బిగ్‌బాష్ లీగ్ (ఔదీదీూ) టోర్నమెంట్‌లో భారత మహిళా క్రికెటర్ యస్తికా భాటియా చేరనుంది. బ్రిస్బేన్ హీట్ జట్టు స్టార్ ఆల్ రౌండర్, సౌతాఫ్రికాకు చెందిన జెస్ జోనాసెన్ తుంటి గాయం కారణంగా ఈ సీజన్‌కు పూర్తిగా దూరమైంది. వైద్యుల సూచన మేరకు జోనాసెన్ టోర్నీ నుంచి తప్పుకోవడంతో, ఆమె స్థానంలో యస్తికా భాటియాను బ్రిస్బేన్ హీట్ ఫ్రాంచైజీ తమ జట్టులోకి ఎంపిక చేసింది.

వికెట్ కీపర్, బ్యాటర్ అయిన యస్తికా భాటియా గతంలో మెల్‌బోర్న్ స్టార్స్ జట్టు తరఫున డబ్ల్యూబీబీఎల్‌లో ప్రాతినిధ్యం వహించింది. అయితే బ్రిస్బేన్ హీట్ జట్టు తరఫున ఆమె బరిలోకి దిగడం ఇదే మొదటిసారి కావడం విశేషం. అంతేకాకుండా ఈ సీజన్‌లో డబ్ల్యూబీబీఎల్‌లో ఆడుతున్న ఏకైక భారతీయ క్రీడాకారిణిగా యస్తికా నిలవడం గమనార్హం. ఆమె జట్టు రెండో మ్యాచ్ నుంచి స్క్వాడ్‌తో కలవనుంది. సిడ్నీ థండర్‌తో జరిగే మ్యాచ్‌లో ఆమె అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. భాటియా రాకపై బ్రిస్బేన్ హీట్ హెడ్ కోచ్ మార్క్ సోరెల్ హర్షం వ్యక్తం చేశారు. టోర్నీ ప్రారంభానికి ముందు అనుభవజ్ఞురాలైన అంతర్జాతీయ క్రీడాకారణీ జట్టులోకి తీసుకోవడం తమకు సానుకూలాంశమని పేర్కొన్నారు. జోనాసెన్ లేని లోటును యస్తికా భర్తీ చేయగలదని, ఆమెకు ఆస్ట్రేలియా పిచ్‌లపై మంచి అనుభవం ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. టీమిండియా మహిళల టీ20 జట్టు తరఫున ఇప్పటివరకు 26 మ్యాచ్‌లు ఆడిన యస్తికా భాటియా 374 పరుగులు సాధించింది.

ఆదిత్య పసిడి పంచ్

న్యూఢిల్లీ: ప్రపంచ బాక్సింగ్ అండర్-19 చాంపియన్‌షిప్‌లో భారత కుర్రాడు ఆదిత్య (55 కిలోలు) పసిడి పంచ్ విసిరాడు. మాంటెనెగ్రోలోని బుడ్వాలో మంగళవారం జరిగిన ఫైనల్లో ఆదిత్య 4-1తో ఇస్లామ్ మగొమెదోవ్ (రష్యా)ను ఓడించాడు. మహిళల్లో మేఘా షెకాంద్ (80 కిలోలు) ఫైనల్లో 0-5తో ఎకటరీనా (రష్యా) చేతిలో ఓడి రజతానికి పరిమితమైంది.





ప్రియాన్ష్ ట్రిపుల్ సెంచరీ.. 79 ఏళ్ల రికార్డు బద్దలు

రంజీ ట్రోఫీ 2026-27లో బరోడా యువ బ్యాటర్ ప్రియాన్ష్ మోలియా చరిత్ర సృష్టించాడు. ఎలైట్ గ్రూప్-ఏలో భాగంగా జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 21 ఏళ్ల ఈ యువ బ్యాటర్ ట్రిపుల్ సెంచరీ (321)తో చెలరేగాడు. ఈ క్రమంలోనే అతడు 79 ఏళ్ల రికార్డును బ్రేక్ చేశాడు. బరోడా తరఫున ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా నిలిచాడు.

1947లో గుల్ మహమ్మద్ బరోడా తరఫున ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 319 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోర్‌గా ఉండింది. ఈ రికార్డును ప్రియాన్ష్ తాజాగా అధిగమించాడు. అలానే ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన ఏడో అతి పిన్న భారత బ్యాటర్‌గా నిలిచాడు. 21 ఏళ్ల 132 రోజుల వయసులో ప్రియాన్ష్ ట్రిపుల్ సెంచరీ చేశాడు. ఇప్పటి వరకు ఈ రికార్డు భారత బ్యాటర్‌గా వసీం జాఫర్ (18 ఏళ్ల 262 రోజులు) పేరిట ఉంది.

మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచిన బరోడా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు ధ్రువ్ పటేల్(21), శివాలిక్ శర్మ(29) తక్కువ పరుగులకే పెవిలియన్ చేరారు. ఈ క్రమంలో ప్రియాంష్ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. 492 బంతుల్లో 36 ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 321 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మహేశ్ పిథియాతో కలిసి ఏడో వికెట్‌కు 232 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. పిథియా తన తొలి ఫస్ట్‌క్లాస్ సెంచరీ (102) సాధించాడు. ప్రియాంష్, పిథియా సత్తా చాటడంతో బరోడా తొలి ఇన్నింగ్స్‌లో 616 పరుగులకు ఆలౌటైంది. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు ప్రియాంష్ నిలకడగా ఆడుతూ.. చివరి వరకు నిలపడ్డాడు.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన జమ్మూ కశ్మీర్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 6 పరుగులు చేసింది. కమ్రాన్ ఇక్బాల్ (0), షుభమ్ ఖజూరియా (2) క్రీజ్‌లో ఉన్నారు. జమ్మూ కశ్మీర్ బరోడా తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ఇంకా 610 పరుగులు వెనుకపడి ఉంది. ఈ మ్యాచ్ వడోదరాలోని రిలయన్స్ స్టేడియంలో జరుగుతోంది.



12 బంతుల్లో 50 పరుగులు.. యువరాజ్‌కు అభిషేక్ శర్మ ఫన్నీ కౌంటర్..

న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. కేవలం 38 బంతుల్లోనే 113 పరుగులు చేసి భారత్‌కు ఘన విజయాన్ని అందించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్ తర్వాత అతడికి తన గురువు, మాజీ భారత క్రికెటర్ యువరాజ్ సింగ్ నుంచి సరదా సవాలు ఎదురైంది. దీనికి అభిషేక్ కూడా నవ్వులు పూయించేలా సమాధానం ఇచ్చాడు. న్యూజిలాండ్‌పై అభిషేక్ శర్మ, యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ దూకుడుగా ఆడటంపై యువరాజ్ సింగ్ ప్రశంసలు కురిపించాడు. అదే సమయం లో అభిషేక్‌ను సరదాగా ఆటపట్టించాడు. 'ఇప్పటికీ 12 బంతుల్లో 50 పరుగులు చేయలేకపోతున్నావు కదా అభిషేక్' అంటూ ట్వీట్ చేశాడు. 2007 టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌పై యువరాజ్ కేవలం 12 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. స్టువర్ట్ బ్రాడ్ వేసిన ఒకే ఓవర్లో వరుసగా ఆరు సిక్సర్లు బాది ప్రపంచ క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. 12 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన రికార్డు ఇప్పటికీ యువీ పేరిటే ఉంది. మ్యాచ్ అనంతరం యువరాజ్ వ్యాఖ్యపై స్పందించిన అభిషేక్ నవ్వుతూ ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. 'ఆ సమయంలో యువీ పా ఎలాంటి క్రికెట్ ఆడేవాడో నాకు తెలియదు. కానీ 12 బంతుల్లో 50 పరుగులు చేయడం అంత సులభం కాదు. ఎవరైనా బ్యాటర్ అలా ఆడాలంటే అది చాలా కష్టం. అప్పు డప్పుడు మాత్రమే అలాంటి అద్భుతాలు జరుగుతాయి' అని అభిషేక్ పేర్కొన్నాడు. వ్యక్తిగత రికార్డుల కంటే జట్టును గెలిపించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశాడు.

రాము జాతీయ రికార్డు



హైదరాబాద్ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లోశాట్ అథ్లెటిక్స్ అకాడమీ అథ్లెట్ ఎల్.రాము జాతీయ రికార్డుతో స్వర్ణం కొల్లగొట్టాడు. చెన్నైలో జరిగిన అండర్-18 బాలుర 400 మీటర్ల రేసును రాము 46.80 సెకన్లలో ముగించి సరికొత్త రికార్డుతో పసిడి అందుకున్నాడు. ఇక, ఇదే టోర్నీలో రాము 200 మీటర్ల రేసులో రజతం నెగ్గాడు.

PRINTED, PUBLISHED AND OWNED DONDLAVAGU BHAVYA, PRINTED AT LAKSHMI OFFSET PRINTERS, CHUTTUGUNTA, VIJAYAWADA AND PUBLISHED FROM VIJAYAWADA
D.NO. 28-2-22, II FLOOR, SHAIK MOHIDDEEN STREET, ARUNDELPET, VIJAYAWADA-520002. EDITOR DONDLAVAGU BHAVYA. PH . 08562-461571 APTEL/2025/16480